ప్రజాశక్తి

Vol. 2, no. 85

(Mar. 31, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 85

(Mar. 31, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 31-3-47 సోమవారం [సంచిక 85

[illegible] పోలీసు [illegible]

అప్పనగర్ల, మార్చి 30

[illegible] తెల్లవారుజామున డిప్యూటీకలెక్టర్, డి. వై. [illegible] 30 మంది రిజర్వుపోలీసుల సహాయంతో [illegible] మెరక, నరసింహాపురం, స్వతంత్రపురం, [illegible] చేరి దాడిచేశారు. ఇండ్లలో దూరి [illegible] ఎక్కడున్నారో చెప్పమని బెదరించారు. [illegible] రైతులను అరెస్టుచేశారు. 29 వ [illegible] రిజర్వుపోలీసులువచ్చి బోదా [illegible] దుర్భాషలాడుతున్నారు.

రామానందతివారి [illegible]

పాట్నా, మార్చి 30

బీహారు పోలీసు సమ్మెనాయకుడు [illegible] తివారీ నేటిపుదయం, పోలీసు అధికారులు [illegible] ఆశ్రమంలోవున్న తన్ను అరెస్టు చేయ[illegible] తెలియజేశారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తర్వాత మ[illegible] తివారీ విషయం మాట్లాడుతానని గాంధీజీ [illegible] చేశారని తెలుస్తున్నది.

రాజ్యాంగ సంప్రతింపులు తిరిగి ప్రారంభం

పోటీలు పెట్టి చీల్చే యత్నం

తాత్కాలిక ప్రభుత్వ అధికారాలు హెచ్చిస్తారనే ఊహలు

లండన్, మార్చి 29

వైస్రాయి మౌంటుబాటన్ భారత నాయకులతో చర్చలు జరుపనున్నారు. ఈ సంప్రదింపులతో పరిస్థితిని సమగ్రంగా తెలుసుకొని తర్వాత తన ప్రణాళికను అమలు జరుపగలడని బ్రిటిష్ అధికార వర్గాలు అనుకుంటున్నట్లు రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు.

భారత రాజకీయవిషయంలో పరిస్థితిని బట్టి స్వేచ్ఛగా వ్యవహరించేందుకు మౌంటుబాటన్‌కు బ్రిటిషు ప్రభుత్వం అధికారమిచ్చిందట. ఈ సంప్రదింపులు కొన్ని వారాల్లోనే ముగించటంవలనవుతుందని ఇక్కడి [illegible] చెబుతున్నారు.

తాత్కాలిక ప్రభుత్వాన్ని బాగా దృఢతరంచెయ్యడమే బ్రిటిష్ ఉద్దేశమని, [illegible] అవసరమయితే [illegible] తాత్కాలికప్రభుత్వానికి అధికార మప్పగించవలసివస్తున్నదనికూడా అధికారులు అనుకుంటున్నారట. అందుకని సాధ్యమైనంత ప్రాతినిధ్యం, బలంకలదానిగా తాత్కాలిక ప్రభుత్వాన్నిచేసేందుకు వైస్రాయి ప్రయత్నిస్తాడని రాయిటర్ విలేఖరి లండన్ వర్గాల అభిప్రాయాన్ని సూచిస్తున్నారు.

కాంగ్రెస్ వర్కింగుకమిటీ తాత్కాలిక ప్రభుత్వాన్ని అధినివేశ ప్రభుత్వం లాగా చూడాలని కోరింది. కాని అలాంటిదేమీ సాధ్యంకాదని లారెన్సు పార్లమెంటులో స్పష్టపరచిన సంగతి తెలిసినదే. అంతేకాక ముస్లింలీగు,తాత్కాలిక ప్రభుత్వానికి అధికారాలను బాధ్యతలను పెంచరాదని కోరుతున్నది.

పైగా పాకిస్తాన్ ప్రాంతాలనే వాటిలో-సింధు బెంగాల్ మొదలైన రాష్ట్రాలకు తామే వేరొక రాజ్యాంగ నిర్మాణం చేసుకుంటామనికొందరు లీగు నాయకులు ప్రకటించారు.

ఒకవేపు పంజాబులో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు విప్పుముట్టించి దేశవిభజనే పరిష్కారమనిపించాలని చూస్తున్నారు. ఎలాగైనా కాంగ్రెస్ లీగులను పోటీలుపెట్టి తాము తయారుచేసిన ప్రజాతంత్ర విరుద్ధమైన బ్రిటిష్ పథకాన్ని కాంగ్రెసు లీగునాయకులు ఒప్పుకొనేట్టు చేయాలనేది బ్రిటిష్ కోరిక.

ఇలాంటప్పుడు వైస్రాయి సంభాషణల ద్వారా తాత్కాలిక ప్రభుత్వానికి స్వేచ్ఛా స్వతంత్రాలు కలుగుతాయని ఆశించలేము. మరింత కాంగ్రెస్ లీగు నాయకులకు పరస్పర వైరుధ్యం కలిగించేందుకే బ్రిటిష్ ఈ అవకాశాన్ని వినియోగించుకుంటుంది.

బీహారు పోలీసు సమ్మె

పోలీసు నాయకుడు గాంధీజీని కలుసుకొన్నాడు

పాట్నా, మార్చి 29

పాట్నా. పోలీసుసమ్మె నాయకుడు రామానందతివారి (ఆయనను పట్టుకొంటే 2 వేల రూపాయల బహుమతి ఇస్తానని ప్రభుత్వం ప్రకటించింది.) నేటి మధ్యాహ్నం గాంధీజీని కలుసుకొన్నారు. తివారీవచ్చి తనను కలుసుకోమని గాంధీజీ నిన్నటి రోజున ఆయన సహచరులతో చెప్పారు. దానిమీద తివారీ నేడు గాంధీజీని కలుసుకొన్నారు.

సాయంకాలం పెద్దపెద్ద పోలీసు అధికారులంతా గాంధీజీ క్యాంపుకు వచ్చారు. కాని అక్కడనేవుండి గాంధీజీతో చర్చలు జరుపుతున్న [illegible] బయటకువచ్చి అప్పటికి తివారీని అరెస్టుచేయవద్దని చెప్పారు.

తివారీని పోలీసుల కోర్కెలను వ్రాతమూలకంగా యివ్వమని గాంధీజీ కోరారు. మరల సాయంకాలం గాంధీజీని తివారీ కలుసుకొంటాడు.

ప్రొఫెసర్ బారీ ప్రశంస

ఆయన హత్యపై సంతాప ప్రదర్శన

పాట్నా, మార్చి 29

నేడు బంకీపూర్ మైదానంలో ప్రొఫెసర్ బారీ హత్యకు సంతాపం తెలుపుతూ బీహార్ ప్రధాని శ్రీకృష్ణసిన్హా అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. అబ్దుల్‌బారీ హిందూ-ముస్లిం సఖ్యతకై అద్భుతసేవ చేశారని. ఆయన ఆదర్శాన్ని ప్రజలు అనుకరించాలని ప్రధాని చెప్పారు.

"ఆయన నాయకత్వం క్రింద [illegible]పూర్, జంషెడ్‌పూర్ కార్మికుల [illegible] పోరాటాలు చరిత్రలో నిలిచిపో[illegible]"

గాంధీజీ సంతాపం

ఉదయం గాంధీజీ షికారు బయలు[illegible] సమయంలో బారీ హత్యవార్త [illegible] గాంధీజీ చాలవిచారపడ్డారు. తర్వాత [illegible] మైదాన్‌కు వెళ్ళి ప్రొఫెసర్ బారీ [illegible] గాంధీజీ చూశారు.

మేజర్ జనరల్ షానవాజ్ హత్య[illegible] కానికివెళ్ళి, విచారణచేసి, వివర[illegible] గాంధీజీకి నివేదించారు.

బారీ హత్యావార్త రాగానే విచారం తెలుపుతూ టాటా కంపెనీ అధికారులు,ఆశ్యకసరకాలులుతప్ప మిగిలినవన్నీ మూసివేయడానికి నిర్ణయించారు. స్థానిక బ్యాంకులు కూడ ఆయన గౌరవార్థం ఒకగంటసేపు మూయబడినాయి. నగరంలో పూర్తిహర్తాళ్ జరిగింది.

కార్మికులకు అపారమైన సేవ చేశారు

కలకత్తా, మార్చి 29

బొగ్గు కార్మిక కాంగ్రెస్ అధ్యక్షులు దేవ్‌సేన్ ఎమ్. ఎల్. ఏ. ప్రొఫెసర్ బారీ కార్మికులకు చేసిన సేవను ఉగ్గడిస్తూ ఇల్లా అన్నారు:

భూమిపై రైతుకే హక్కుండాలి

భారీ పరిశ్రమలు ప్రభుత్వపరం చెయ్యాలి

విదేశ పెట్టుబడి పెత్తనం పోవాలి

అఖిలాశియా మహాసభ నివేదికల సూచన

న్యూఢిల్లీ, మార్చి 29

ఈ రోజు మధ్యాహ్నం అఖిలాశియా మహాసభ ప్రాథమిక సమావేశం జరిగింది. వలస ఆర్థిక విధానంనుండి జాతీయ ఆర్థిక విధానం ఎలా మారాలి. వ్యవసాయాన్నెలా అభివృద్ధి పరచాలి అనే విషయాలపై ఉపసంఘాలు తయారుచేసిన నివేదికలను మహాసభ అంగీకరించింది.

జాతీయ ఆర్థికవిధానం

జాతీయ ఆర్థికవిధానం ఎలా ఏర్పరచాలన్న విషయమై ఆమోదించిన నివేదిక తొలుత వలస ఆర్థికవిధానంలోని అవకతవకలను, విదేశపీడనను వివరించింది. పరిశ్రమలు కుంటుపడి విదేశపెట్టుబడిక్రింద కేవలం ముడిసరుకులు ఉత్పత్తిచేసేందుకే ఉపయోగపడే ఆర్థికవ్యవస్థ పరిపడదనిచెప్పి జాతీయ ఆర్థిక వ్యవస్థను ఇలా సలహా యిచ్చింది:

విదేశపెట్టుబడి పెత్తనంపోవాలి

విదేశపెట్టుబడి పెత్తనం పోవాలి. ఇది కేవలం రాజకీయసమస్యం ముందిది పరిష్కారంకావాలి. తర్వాత వ్యవసాయాన్ని అధునిక పద్ధతుల్లో నడపాలి. చేతిపనులను పెంచాలి. సహకారసంఘాల నేర్పరచాలి. అభివృద్ధికరమైన స్థానిక స్వపరిపాలనను ఏర్పరచాలి. ధరలను కంట్రోలు చేయాలి. కనీస వేతనాలను, సాంఘికభీమాను ఏర్పరచాలి. పరిశ్రమలను పెంపొందించాలి.

ఈ కార్యక్రమంలో వచ్చే యిబ్బందులను దేశపరిస్థితులను అనుసరించి మార్పుకో వచ్చునంటే వివిధ దేశప్రతినిధులు వాని నెదుర్కొన్నారో సూచించారు. ఆశియాదేశాలన్నీ ఒకరకమైన ఆర్థిక విధానాన్ని తయారుచేసి అంతర్జాతీయ సంస్థ యెదుట పెట్టాలని ఆ నివేదికలో వుంది.

వ్యవసాయ పునరుద్ధరణ

వ్యవసాయ పునరుద్ధరణను గూర్చిన నివేదిక ఈ క్రింది సూచనలను చేసింది:

"మొట్టమొదట వ్యవసాయంలో పనిచేసే ప్రజల జీవిత ప్రమాణాన్ని హెచ్చించేందుకు పనిచేయాలి. ఆధునిక పద్ధతులతో పంటను పెంచాలి. బీడు భూములను సాగుకు తేవాలి.

"రైతుకు పెట్టుబడి దొరికేట్టు చూడాలి. ఆ పెట్టుబడిని ఆధునిక పరికరాల్ని, ఎరువుల ద్వారా ఇవ్వాలి. ప్రభుత్వమే ఈ పెట్టుబడిని సరఫరా చేయాలి

భూమిపై రైతుకే హక్కుండాలి

"రైతులకు వ్యవసాయమేకాక, మరి కొన్ని చేతిపనులద్వారా వృత్తులను కల్పించాలి. కర్మాగారాలను వేరువేరుచోట్ల స్థాపించాలి. ఆశియాదేశాలు ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడినవి. అందువల్ల ముడి సరుకులను పంపి, యూరోపునుండి తయారైన సరుకులను తెప్పించుకుంటున్నవి. ఈ మారకం రైతుకు నష్టదాయకంగా ఉండకుండా చూడాలి. వీరికి తగిన రవాణా సౌకర్యాలుకూడ ఏర్పరచాలి.

"వ్యవసాయ పంటలో భూస్వామికి వర్తకునికి ఎక్కువభాగం పోకుండా చూడాలి. భూమివిధానంలో ప్రధానమైన సంస్కరణలు జరగాలి. అసలు భూమిదున్నేవానికి భూమిపై యాజమాన్యముండాలి. సహకార మార్కెటింగు సంఘాలద్వారా వ్యవసాయాదాయం ఎక్కువ రైతుకే చెందేట్లు చేయాలి.

వ్యవసాయకూలీలకు పొలమివ్వాలి

"వ్యవసాయ కూలీలకు భూమినివ్వాలి. అప్పుడే ఆసమస్య పరిష్కారమవుతుంది. ఎలాగైనా వ్యవసాయంలో న్యాయమైనభాగం వ్యవసాయ కూలీలకు వచ్చేటట్టు చూడాలి. "సోవియటులోని సమిష్టి వ్యవసాయాన్ని అభినందిస్తున్నాము. పాలస్తీనాలోని యూదుల సహకార సంస్థలను అభినందిస్తున్నాము. ఆశియా అంతటా ఆహారోత్పత్తికి తీవ్రంగా కలిసి పనిచేయాలి. ఇందుకు సోవియట్ సహకార వ్యవసాయ పద్ధతిగాని, లేక పాలస్తీనాలోవలె పరస్పర సహకార పద్ధతినిగాని, అవలంబించాలి.

"ఏమైనప్పటికి ప్రధానమైన భూమివిధానంలో సంస్కరణలు జరగాలి లాభంలేదు. సేద్యంచేసే రైతుకే భూమిపై యాజమాన్యం వుండాలి అనే సంస్కరణను అమలు జరపాలి.

బియ్యం ఆశియా దేశాలనుండే తెప్పించాలి

"బియ్యం ఎక్కువభాగం ఆశియాలోనే తయారవుతున్నప్పటికీ అమెరికా నుండి ఇప్పుడు బియ్యం తెప్పిస్తున్నారు. అలాకాక ఆశియా దేశాలనుండి తెప్పించేట్టు చూడాలి.

"ప్రతిదేశము వ్యవసాయ పునరుద్ధరణకు పూనుకోవాలి. ఈ విషయంలో ఆశియా దేశాలు పరస్పర సహకారం చేసుకునేందుకు వీలున్నదని భావిస్తున్నాము. వివిధ ఆశియా దేశాల అనుభవాన్ని, సలహాలను పాటించి వ్యవహరించ వీలున్నది.

పరిశ్రమలను పెంపొందించాలి

పరిశ్రమల అభివృద్ధిని గూర్చిన నివేదికలో ఈ క్రింది అంశాలున్నవి.

"సోవియట్ ఆశియా రిపబ్లిక్కులు, టర్కీ, పాలస్తీనా, వగైరా ఆశియా దేశాలలోని కొన్ని భాగాలు తప్ప మిగిలిన ఆశియా భాగమంతా పరిశ్రమలలో వెనకబడివున్నది. కేవలం ముడిసరుకులను ఎగుమతిచేసే స్థితిలోనే ఉండిపోయి. మిగత వస్తువులకు ఇతరదేశాల దిగుమతులపై ఆధారపడవలసి వస్తున్నది. ఆశియా స్వతంత్రానికి పరిశ్రమాభివృద్ధి కొలతబద్ద. ఈ అభివృద్ధిమీదనే స్వతంత్రం ఆధారపడుతుంది.

"ప్రధానంగా పెట్టుబడి, భారీయంత్రాలదే ఇప్పుడు సమస్య. యంత్రాలను విదేశాలనుండి తెప్పించుకోవాలి. తమ వస్తువుల ఎగుమతులమాత్రమే వీనికి చాలవు. కాబట్టి విదేశ పెట్టుబడిని కొంత తెప్పించుకోక తప్పదు. కాని దేశీయ ఆర్థిక వ్యవస్థపై విదేశ పెత్తనం సాగనిస్తే తిరిగి వలసదేశమే అయిపోతుంది. కాబట్టి ఈ విదేశ పెట్టుబడిని వ్యక్తులుకాక, ప్రభుత్వాలే తీసుకోవాలి. అప్పుడు విదేశీయులు పరిశ్రమలపై పెత్తనం వహించకుండా చేయవచ్చును."

ఈ విషయంలో ప్రతినిధుల మధ్య విభేదాలు ఏర్పడినవి. వ్యక్తులే పెట్టుబడి తెచ్చుకొనేట్టు ఉండాలని ఒక ప్రతినిధి పట్టుబట్టాడు. ఏమైనా విదేశ పెట్టుబడి విషయంలో చాల జాగ్రత్తగా ఉండాలని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించారు దీనికొక సమాధానమార్గం సూచించారు. లాభాలకొక పరిమితి కనీస జీవితపరిమాణం నిర్ణయించాలన్నారు.

పోలీసుల జీతాలు పెంచడానికి నిర్ణయం

బేసిక్ జీతం రు.30లకు పెంచారు

మద్రాసు, మార్చి 29

పోలీసుల, పోలీసు చిన్న వుద్యోగుల జీతాలను పెంచడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. క్రొత్తపద్ధతి ప్రకారం కానిస్టేబులుయొక్క జీతం (బేసిక్) 30 నుండి 40 రూపాయలవరకు వుంటుంది. హెడ్ కానిస్టేబుల్‌కు రు. 40 నుండి రు. 60 వరకు వుంటుంది.

లంచగొండితనం నిర్మూలించడానికి

మద్రాసు ప్రభుత్వ ప్రయత్నాలు

మద్రాసు, మార్చి 29

నేడు మద్రాసు ఎసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పోలీసుశాఖామంత్రి సుబ్బరాయన్‌గారు లంచగొండితన నిర్మూలనానికి సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ విషయంలో యు. పి. లో జరుగుతున్న పనినిగూర్చి రిపోర్టు తెప్పించి అవసరమైతే వారి పంథా తొక్కగలమని చెప్పారు. గత 6 మాసాలలో 180 ఆఫీసర్ల లంచగొండితనంకేసులు విచారణ చేయబడ్డాయని తెలిపారు.

కార్మిక తగాదాల బిల్లు

కార్మిక తగాదాల పరిష్కారం విషయమై సమాధానమిస్తూ, కార్మిక మంత్రి వి. వి. వి. రాఘవ్ ఇల్లా చెప్పారు:

"కేంద్ర ఎసెంబ్లీలో ఈ మధ్యనే ప్యాసయిన కార్మిక తగాదాల బిల్లు (సమ్మెను నిషేధిస్తూ, బలవంతపు రాజీ కుదిర్చేటందుకు ఉద్దేశించబడింది) ఈ రాష్ట్రంలో వెంటనే ప్రవేశపెట్టి అమలు జరుపుతాం.

సర్వవ్యాప్త సమ్మె వాయిదా పడింది

మద్రాసు, మార్చి 29

బంకింగ్‌హాం మిల్లు కార్మికులకు సానుభూతిగా సర్వవ్యాప్త సమ్మె జరుపమని మద్రాసు ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు ఇచ్చిన పిలుపు ప్రధానమంత్రి, కార్మిక మంత్రి చేసిన ప్రకటనల ననుసరించి వాయిదావేశారు.

కార్మికులకు, యజమానులకు మధ్యగల తగాయిదాను పరిష్కరించడానికై యజమానులతో రాయబారాలు సాగుతున్నాయనీ, ఈ సమయంలో సర్వవ్యాప్తసమ్మె చిక్కులు తెస్తుందనీ కార్మికమంత్రి ప్రకటించారు.

చిన్న ఉద్యోగుల జీతాలు పెంచడానికి వున్న అభ్యంతరం

నేడు పై శాసనసభలో పార్లిమెంటరీ బిల్లుమీద చర్చ జరుగుతూండగా సభ్యులు ప్రభుత్వం ప్రాథమికోపాధ్యాయుల జీతాలను గురించి శ్రద్ధ తీసుకోవడంలేదని అన్నారు. ప్రజలకంతగా పనికిరాకుండా వున్న ఒరుగులు మొదలయినవాటి కొరకై సబ్సిడీలిచ్చి ధనం వ్యయపరచరాదని అన్నారు.

దానికి సమాధానమిస్తూ ఫైనాన్సు మంత్రి ఆహారపదార్థాలకిచ్చిన సబ్సిడీలు, మాతలు మొదలగువాని త్రవ్వుదలకు, మరమ్మతులకు ఇచ్చిన సబ్సిడీలు, అధికాహారోత్పత్తి కార్యక్రమము ఎంతో ధనవ్యయానికి కారణం కావడంచేత చిన్నవుద్యోగుల జీతాలు పెంచడానికి డబ్బు లేకపోయిందన్నారు. ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచడానికి త్వరలోనే నిర్ణయాలు చేస్తామని చెప్పారు.

Microfilmed from photocopy

చిలకలూరిపేటలో 144 వ సెక్షన్
పికెటింగు చేస్తున్నవారిపై లాఠీఛార్జి

కమ్యూనిస్టు కమిటీ ఆఫీసు సోదా

నరసారావుపేట, మార్చి 29

చిలకలూరిపేట నేషనల్ పొగాకు కంపెనీ సమ్మె యింకా సాగుతోంది. పోలీసుల దౌర్జన్యాలు మితిమీరుతున్నప్పటికీ, కార్మికులు పట్టుదలతో సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకూ 30 మంది కార్మికనాయకులు అరెస్టు చేయబడ్డారు. ఇందులో 26 మంది ఐ. పి. సి. 147, 140, 332, 307 సెక్షన్ల క్రింద నిర్బంధింపబడినవారు. తక్కిన నలుగురు కార్మికనాయకులపైని 188 వ సెక్షను క్రింద నేరారోపణ చేయబడింది. పై 26 గురిపై బైలు అప్లికేషను ఏప్రిల్ 7 వ తేదీని విచారణకు వస్తుంది. అరెస్టుకాబడిన కార్మిక నాయకులలో 12 మందిని గుంటూరు సబ్ జైలులో వుంచారు.

మార్చి 26 వ తేదీ సాయంత్రం 3 గంటలకు 144 వ సెక్షను జారీచేయబడింది. చిలకలూరిపేట కమ్యూనిస్టుకమిటీ ఆఫీసు సోదా చెయ్యబడింది. పొగాకు కార్మికసంఘ కార్యదర్శి సుబ్రహ్మణ్యంగారికోసం పోలీసులు విధీవిరామంలేకుండా తిరుగుతున్నారు.

ఈవేళ ఉదయం పికిటింగుచేస్తున్న కార్మికులపై లాఠీఛార్జీ చేశారు. వివరాలింకా తెలియవు.

కౌల్లులపై బహిరంగ విచారణజరపాలి

ప్రభుత్వానికి కామ్రేడ్ పిల్లలమర్రి విజ్ఞప్తి

బెజవాడ, మార్చి 27

[illegible]

రాష్ట్ర ప్రెస్‌కార్మిక నాయకుని ఖండన

[illegible]

బీడీ కార్మికుల డబ్బు అపహరణ

[illegible]

రైస్, ఆయిల్ మిల్లు కార్మికుల స్థితిగతులు

[illegible]

23 వేల రైస్‌కార్మికులకు నిరుద్యోగం
ఆంధ్ర ప్రజలకు ఆహార సంక్షోభం

రానున్న ప్రమాదాన్ని ఎదుర్కోవాలని రాష్ట్ర ఫ్యాక్టరీ కార్మిక నాయకుని హెచ్చరిక

బెజవాడ, మార్చి 27

ఆంధ్రరాష్ట్ర ఫ్యాక్టరీవర్కర్స్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు యం. భాస్కరరావుగారు క్రిందివిధంగా ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్రలోని రైసుమిల్లులలో, సుమారు 25 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ మిల్లులు ప్రతిసంవత్సరం డిసెంబరు నుంచి పని ప్రారంభించి, మార్చిప్రాంతానదాగా పనిసాగుతూ వుండేది. మార్చినుంచి చాలా ప్రాంతాలలో రేయింబవళ్ళు మిల్లులు పనిచేస్తూవుండేవి కాని నేడు మిల్లులుమూతబడిపోయి, 25 వేలమంది కార్మికులు నిరుద్యోగులయ్యే ప్రమాదం ఏర్పడింది. యిప్పటికప్పుడే అనేక ప్రాంతాలలో రైసు మిల్లులను మూసివేసి, వందలకొంది కార్మికులను నిరుద్యోగులపాలు జేశారు.

మిల్లులు పనిజేయకపోవుటకు కారణం

[illegible]

కార్మికులకు హెచ్చరిక

[illegible]

మంత్రివర్గానికి విజ్ఞప్తి

[illegible]

మిల్లు యజమానుల కుట్రలు

[illegible]

పౌండ్రీయజమాని మోసం

అసమ్మతిగా సమ్మె

బెజవాడ, మార్చి 28

బెజవాడ యింజనీరింగు వర్కర్సు యూనియన్ ప్రెసిడెంటు వెల్లంకి వెంకటేశ్వరావుగారిలా ప్రకటిస్తున్నారు.

చిట్టూరి రామకృష్ణయ్యగారి యూనివర్సల్ ఇంజనీరింగు కంపెనీలోని కార్మికులు అనేక రోజులనుండి తమ హక్కులకోసం ఆందోళన చేస్తున్నారు. ఈ నెల 12, 13, 14 తేదీలలో జరిగిన లాకౌటు కాలమునకు జీతము ఇవ్వాలి, కార్మికుల కోర్కెలు సంవత్సరాదినాడు పరిష్కరించుతానని యీయన వాగ్దానం చేసినాడు. కాని సంవత్సరాదినాడు ... ఇస్తూ, నెలజీతం కార్మికులకు 15 రోజుల బోనసు, వారజీతం కార్మికులకు 8 రోజుల బోనస్సు యిస్తానని కార్మికులలో తగువు తెచ్చుటకు ప్రయత్నము చేశారు. కార్మికులు లొంగలేదు.

దీనిపై కార్మికులను లొంగగొట్టేనిమిత్తం ఫ్యాక్టరీ చట్టమునకు వ్యతిరేకముగా పగలంతా పనిచేసినకార్మికులను రాత్రి తెల్లవార్లూ యజమాని నిర్బంధముగా పనిచేయించారు.

మరునాడు మధ్యాహ్నం కార్మికులు తమ కోర్కెలు తీర్చమని అడగగా, రాత్రి పని ...

[illegible]

ఆయిల్ కార్మికులను కూడా దగా

[illegible]

తప్పిపోయినది

[illegible]

ధాన్యంధరఏమాత్రం పెంచబోమని
మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, మార్చి 27

ఇక ధాన్యంధరలు పెంచబడమంటూ ఉందని, ప్రొక్యూర్‌మెంటు ఉద్యోగులు కోరిన వ్యవధిలో ధాన్యం యివ్వకపోతే,నిర్బంధంగా తీసికోవడమే కాకుండా అట్టి ధాన్యానికి ప్రస్తుతము నిర్ణయించిన ధరలకంటె కూడ తగ్గించి యివ్వబడుతుందని, నేడు మద్రాసుప్రభుత్వం క్రిందివిధంగా ఒక ప్రకటనచేసింది.

ధాన్యంధరలు తిరిగి పెంచబడతాయని, లేక ఏదోవిధంగా బోనసు యివ్వబడుతుందని ఎంచి ఉత్పత్తిదారులు ధాన్యం అమ్మడం లేదని ప్రభుత్వానికి తెలిసింది. ధాన్యంధరలు పెంచితే మిగతా వస్తువుల ధరలుకూడ పెరిగిపోతాయనే కారణంతో, ధాన్యంధరలు పెంచడానికి కేంద్రప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. ఈ పరిస్థితులలో మద్రాసు ప్రభుత్వానికి ధాన్యంధరలు పెంచే ఉద్దేశం ఎంతమాత్రం లేదు. బోనసు కూడ యివ్వదలచలేదు.

ఆహారపరిస్థితి ఈ సంవత్సరం క్లిష్టంగానే ఉంటుంది. గత సంవత్సరంతో పోల్చిచూస్తే కేంద్ర ప్రభుత్వం సప్లయిచేసేది కూడ చాల తక్కువగా ఉంటుంది.

ధాన్యం అమ్మకుండా అట్టిపెడితే, ధరలు పెంచుతారనే దురభిప్రాయాన్ని ఉత్పత్తిదారులువదులుకొని, తమవద్దనున్న అదనపు ధాన్యం వెంటనే, యిపుడు నిర్ణయించిన ధరలకే తమంత తాము అమ్మివేయాలని ప్రభుత్వం కోరుతున్నది

సంవత్సరం పొడుగునా 12 ఔన్సుల బియ్యం యివ్వాలన్నా, రేషనింగు విఫలం కాకుండా వుండాలన్నా ధాన్యసేకరణ జయప్రదంగా జరిగితీరాలి. అందుచేత ప్రొక్యూర్‌మెంటు ఉద్యోగులు కోరిన వ్యవధిలో ధాన్యం యిచ్చివేయకపోతే నిర్బంధించి తీసికోవాల్సివస్తుంది. నిర్బంధించి తీసికొన్న ధాన్యానికి ధర, యిప్పటికంటె కూడ తగ్గించి యివ్వబడుతుంది.

ఆంధ్రలో ఆహార సంక్షోభం

పల్నాడులో కరువు పరిస్థితి

పిడుగురాళ్ల, మార్చి 27

పల్నాడుతాలూకాలో చాలభాగం ధాన్యం లేక ప్రజలు తిండికి అల్లాడిపోతున్నారు. రేషను డిపోలలో ధాన్యము దొరకడంలేదు. ప్రస్తుతం కొన్నిచోట్ల జొన్నలు మొదలగు మెట్టధాన్యం కూడ రూపాయకు మానిక చొప్పున అమ్ముచున్నారు. ప్రతివారు డబ్బు చేతబట్టుకొని తిరుగువారేకాని ధాన్యం ఎవరికి [illegible] ఎవరికివారు తెప్పించుకొందామన్నా, అధికారులు రానివ్వుటలేదు. కూలీలు, బీదరైతులు తిరిగి పంటలు వచ్చేదాకా ఎలా కాలం గడుస్తుందా అని భయపడిపోతున్నారు. ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసికొని తగినంత ధాన్యం రేషన్‌డిపోలలో విల్వచేయించాలి. ప్రజలకు కంట్రోలు ధరలకు అందించాలని జి. ఆదెయ్యగారు వ్రాస్తున్నారు.

అచ్చమ్మపేటలో ధాన్యం కొరత

అచ్చమ్మపేట, మార్చి 27

సత్తెనపల్లి తాలూకా అచ్చమ్మపేట గ్రామం రేషను డిపోలలో సుమారు 4 మాసాలనుండి జొన్నలు మొదలగు (మెట్ట) ధాన్యం లేవు. బియ్యం మాత్రం మధ్య మధ్య ఒకొకవారం కుంటుపడుతూ వస్తున్నాయి. వారంరోజులనుండి అవీలేవు. ఇంకా వారానికి కూడా వచ్చేటట్లు లేదంటున్నారు. [illegible] పేద ప్రజాసామాన్యం దొంగమార్కెటులో రూపాయికి 2 శేర్ల జొన్నలు, 1½ శేరు బియ్యం చొప్పున కొనుక్కోవలసి వస్తోంది. ఒకప్పుడుఅవీదొరకడంలేదు.

ఇవన్నీ యిలా వుండగా, అచ్చమ్మపేట ఫిర్కా సప్లయి ఆఫీసరు యీ వచ్చేకానిని బియ్యంలో ముందుగా ఉద్యోగులకు, తన యిష్టులకు వారం బియ్యం యిచ్చి, మిగతాని మాత్రంయితరులకు అమ్మిస్తున్నారు. ఇందువల్లఒకవారంలోయితరులకు ఒకరోజుబియ్యం మాత్రందొరికాయి. మరో వారంలో 3రోజులకుమాత్రం పరిపడాయిచ్చారు.

మెట్టధాన్యాలు దొరకక, బయటనుండి ...

[illegible]

దుళ్ళ ఆహార కమిటీ దురాగతం

వ్యతిరేకులకు వస్తువులివ్వడంలేదు

[illegible]

ఆహారధాన్యాల దొంగవ్యాపారం

[illegible]

మశూచి, ఆటలమ్మవ్యాప్తిని అరికట్టండి
రోగస్వభావం, నివారణకు జాగ్రత్తలు

డాక్టర్ జి. రాజారావు

మశూచి (స్ఫోటకం) చాలాగ్రామాల్లో, పట్టణాల్లో విపరీతంగా అలుముకుంటున్నట్లు తెలుస్తున్నది. దీన్ని వెంటనే నిరోధించకపోతే వందలకొంది ప్రజలు ఆహుతిఅవాల్సి వస్తుంది.

రోగలక్షణాలు

మశూచి సూక్ష్మజీవులు శరీరంలోప్రవేశించిన 12 రోజులలోపల రోగంబయటపడుతుంది. అకస్మాత్తుగా వాంతి, తలనొప్పి, వణుకు, అపరిమితమైన నడుమునొప్పి తీవ్రమైన జ్వరముతో వ్యాధి ప్రారంభించును. పిల్లలలో నీళ్ళ విరేచనాలు ముఖ్యలక్షణం. కాళ్ళు, చేతులు కొంగర్లు పోవడంకూడాకద్దు.

మూడవరోజున జ్వరంతగ్గి [illegible] కనిపించును. మొదట్లో [illegible] మీద, చేతి మణికట్టుల మీద, తర్వాత దేహంమీద కాళ్ళవరకు అలుముకుంటుంది. అరిచేతులకు,అరికాళ్ళకుకూడా వ్యాపించును. ఈ పొక్కులు క్రమేణా ఉబ్బి కుండల మధ్యభాగంలో గుంటలు యేర్పడి, చీము బట్టి తెల్లగా కనుపించును. ఈ చీమువల్ల జ్వరం మళ్ళీ వస్తుందిగాని రెండు రోజుల్లో తగ్గి, పొక్కులు వాడుట జరుగును. ఒకవేళ యీ జ్వరంతగ్గకపోతే, అనేక ప్రమాదాలకు గురై రోగి జీవించుట కష్టం.

ఉపచారము

[illegible]

రోగనిరోధం

(1) అందరూ టీకాలు వేసుకోవాలి. (చర్మవ్యాధులు - యితర జబ్బులున్నవారు వేసుకోగూడదు.)

(2) వెంటనే ఆరోగ్యశాఖాధికార్ల సహాయము పొందాలి.

(3) రోగిగల యింటిలో నివసించు ప్రతి ఒక్కరూ, రోగాన్ని తదితరులకు వ్యాపింపచేయకుండా, బాధ్యత గుర్తించి సహాయపడాలి — పిల్లలను స్కూళ్ళకు పంపకుండా మానాలి — పెద్దలు ఉద్యోగాలకు సెలవు పెట్టాలి—స్త్రీలు తమ బంధుమిత్రుల యిళ్ళకు రోగాన్ని వ్యాపింపచేయకుండా శ్రద్ధ వహించాలి.

(4) రోగికి ఉపచారం చేసే వ్యక్తి యీ వ్యాధినుండి రోగిని కాపాడడమేగాక, తనకు రాకుండా, యితరులకు వ్యాపించకుండా, వెయ్యికళ్ళతో మెలగాలి — గదిలోకి ఎవర్నీ ...

రానివ్వకూడదు. దుస్తులు, [illegible] వేరుచెయ్యాలి - రోగివిడిచిన [illegible] లోషన్ నీళ్ళతోగాని లేక [illegible] యంతోగాని చేతులను శుభ్రపరచుకోవాలి. దుస్తులను పాత్రలను [illegible] పెట్టాలి.

(5) సరాఫరాచేయడానికి [illegible] రోగిని చూడటానికివచ్చే [illegible] నిదికోమన్నవారు యిండ్లను [illegible] శుభ్రంగావుండాలి. మాతలలో [illegible] పౌడర్‌తోగాని, లేక పొటాసియం [illegible] నేట్‌తోగాని శుభ్రపరచుకోవాలి ([illegible] మాతికి 2 ఔన్సులు పర్మాంగనేట్ [illegible]) కాచి చల్లార్చిననీటినే [illegible] ఉపయోగించాలి.

(6) రోగిస్నానమైన తర్వాత, [illegible] లోషన్‌తో శుభ్రపరచి వెల్లవేయించుకోవాలి.

ఆటలమ్మ

ఈ సూక్ష్మజీవులేమిటో యింకా కనిపెట్టలేదు—అందుకని వీటికి టీకాలు [illegible]. సూక్ష్మ జీవులు శరీరమందు ప్రవేశించిన 10 రోజుల్లో, యీ రోగం బయటపడుతుంది. చిన్న వయస్సులో యిది సాధారణంగా ...

[illegible] చెవులవెనుక, ముఖంమీద కనిపించి శరీరానికి వ్యాపించి 10 రోజుల్లో పూతమాడి-మాగుగా పొట్టురాలిపోతుంది.

ఇదివచ్చినప్పుడు నిమోనియా లాంటి ఉపద్రవం జబ్బురాకుండా జాగ్రతలు తీసుకోవాలి వ్యాధినిరోధం మామూలే.

పశ్చిమగోదావరిజిల్లా రైతుప్రతినిధుల సభ
ఏప్రిల్ 8 న గొడిచర్లలో

పైపత తయకు తాలూకాలోని గొడిచర్ల అనే పసలపూడి గ్రామంలో ఏప్రిల్ 8 వ తేదీన జరుగుతుంది. గొడిచర్ల గ్రామం పత్యవాడ, కాల్దరి రైల్వే స్టేషనులకు ఒక మైలుదూరంలో ఉంది.

రష్యా, బ్రిటన్ సంధిని బలపరచుటకు ప్రయత్నం

స్టాలిన్ సూచన ననుసరించి సంప్రతింపులు ప్రారంభమయాయి

మాస్కో, మార్చి 28

1941 లో బ్రిటన్ రష్యాలకు కుదిరిన 20 ఏళ్ళ పరస్పర సహాయక ఒడంబడికను, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగ వర్తింపచేసి, దాని గడువును 50 ఏళ్ళకు పెంచడగురించి మాస్కోలో సంప్రదింపులు ప్రారంభమయాయి. సోవియట్ ప్రభుత్వం తరపున విదేశాంగమంత్రి విషిన్‌స్కీ, గోమిన్‌స్కీలు పాల్గొంటున్నారు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు-బ్రిటిష్ రాయబారి సర్ మారిస్ పీటర్సన్, కార్యనిర్వాహక విదేశాంగ సహాయ కార్యదర్శి సర్ ఆలివర్ హార్వీలు.

ఈ సంప్రదింపుల్లో మొదటి సమావేశం గత గురువారంనాడు జరిగింది. రెండవ సమావేశం నిన్న జరిగింది.

లోగడ స్టాలిన్ సూచన

ఈ ఒడంబడికను సవరించాలన్న సూచనను స్టాలిన్ జనవరిలో బెవిన్‌కు రాసిన జాబులో చేశారు.

గత డిసెంబరులో బెవిన్, కామన్సు సభలో మాట్లాడుతూ, మిత్రరాజ్య ప్రధానీ వర్లకులగా బాధ్యతలు తప్ప ఇంకేలాంటి బాధ్యతలనూ బ్రిటన్ గుర్తించదు అని అన్నారు.

1941 లో జరిగిన రష్యా బ్రిటన్ పరస్పర సహకార ఒడంబడికను బెవిన్ ఈ విధంగా తారవిడుస్తున్నారని ప్రవ్దా విమర్శించింది.

ఈ విమర్శసరికాదంటూ బెవిన్ స్టాలిన్‌కు జనవరి 18 న ఒక జాబురాశారు. పైగా 1941 ఒడంబడిక గడువును 20 ఏళ్ళనుంచి 50 ఏళ్ళకు పెంచాలని తాను కోరుతున్నానన్నారు.

స్టాలిన్ ఈజాబుకు జవాబురాస్తూ ఇలా అన్నారు:

"దీనిగడువును 50 ఏళ్ళకు విస్తరించడానికి మీరు నిజంగా ఉద్దేశించినట్లయితే, ఆ ఒడంబడిక బలాన్ని తగ్గిస్తున్న మినహాయింపులనూ, పరిమితులనూ తొలగించడం గురించి ముందుగా ఆలోచించడం అవసరం. వాటిని తొలగించిన తరువాతనే దాని గడువును విస్తరించడంవల్ల ప్రయోజనం ఉంటుంది."

ఈ సూచన ననుసరించి సంప్రతింపులు జరుపవలసిందని బ్రిటన్ లో ఆందోళన సాగింది. ఫలితంగా బ్రిటన్ ఇప్పుడు సంప్రతింపులు జరపడానికి పూనుకుంది.

పోలెండు రక్షణశాఖ సహాయమంత్రి హత్య

వార్సా, మార్చి 28

పోలెండు దేశరక్షణశాఖ సహాయమంత్రి జనరల్ కార్ల్ స్వీర్జెవ్‌స్కీ-వ్నీ-అతని అంగరక్షకులను, మరికొంతమంది ఉన్నతోద్యోగులనూ ఒక హంతకదళం దారుణంగా హత్యచేసింది.

మంత్రివర్గంలో పాల్గొంటున్న ప్రజాపక్షలను వ్యతిరేకిస్తున్న మికొలాజిక్ చేతికింద కొన్ని హంతక దళాలు పని చేస్తున్నట్లు మొన్నటి ఎన్నికల్లో బాగా బయటపడింది. ప్రజాప్రభుత్వాన్ని కూలదోయడానికి పెద్ద కుట్ర జరుగుతూవున్నట్లూ, కుట్రదారులకు బ్రిటన్, అమెరికా పెట్టుబడిదారుల మద్దతు వున్నట్లుకూడా ఇటీవలనే బయటపడింది. ఈ ద్రోహులే యిప్పటి దారుణ హత్యకు కారకులని చాలమంది అనుకుంటున్నారు.

హంతకులను అరెస్టు చేసేందుకు ప్రభుత్వము తీవ్రంగా సన్నాహాలు ప్రారంభించింది. ట్రూమన్ ప్రకటనకు ప్రథమ ఫలితం ఈ హత్యలో కనబడుతున్నదని పోలిష్ రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నారు.

తంజావూరు పరిస్థితులకు మిరాశీదార్లే కారణం

మద్రాస్, మార్చి 28

సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీకి సంబంధించిన శ్రీ కె. జి. శివస్వామిగారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"నేను రాత్రింబగళ్ళు ప్రయాణంచేసి షియాలీ, మాయవరం, నాగపట్నం, తిరుత్తురైపూండీ, మన్నారుగుడి, కుంభకోణం తాలూకాలలో 100 గ్రామాలకు పైగా తిరిగాను. ప్రజారక్షణ చట్టం ఎంతవరకు అవసరం, అది వచ్చిన తర్వాత ఏమి లాభం కలిగింది. కౌలుదార్లకు-మిరాశీదార్లకు కుదిరిన షరతులు ఏవిధంగా అమలుజరుపుతున్నారు - అనేవి పరిశీలించేటందుకై నేను సంచారం చేశాను. వేలకొలది రైతులు, కూలీలు పంటలు నాశనం చేసి జిల్లాను ఎడారి చేసేశారని ప్రకాశం గారు అసెంబ్లీలో చెప్పినది పచ్చి అబద్ధం. కూలీలు ఎక్కువకూలి అడిగితే మిరాశీదార్లు కూలీలను పైనుంచి తెచ్చారు. ఇల్లాగ [illegible] గ్రామాలలో జరిగింది. 2, 3 గ్రామా[illegible] మాత్రం పర్షణలు జరిగాయి. [illegible] రైతులు, మిరాశీదార్ల భూములు ఆక్ర[illegible] కొన్నారన్నది అబద్ధం. ప్రజారక్షణ [illegible] చేయవలసిన అగత్యంలేదు.

[illegible]ట్టం మిరాశీదార్లకే లా[illegible]

[illegible]వందలకొద్ది ఏళ్ళుగా ప్రజల్ని పీడిస్తు[illegible] మిరాశీదార్ల చేతికిది మరో ఆయుధం [illegible] మంది రైతులమీద దొంగతనం కేసు[illegible] తున్నారు. అనేకమంది కూలీ[illegible] అలతూర్‌లో ఇళ్ళనుంచి లేవగొట్టారు. వెదురు దొంకలల్లో తలదాచుకొని [illegible] తింటున్నారు. వారిని అక్కడకూడా [illegible] వెయ్యడంలేదు. కలప్పాల్ గ్రామంలో [illegible] తూన్న దారుణాలకు హద్దులేదు. [illegible] శ్మశానానికి తీసుకుపోతూంటే 144 సెక్షన్ పేరుచెప్పి పోలీసులు అటకాయించారు. తిండిలేక అపూర్వమంది 250 మంది రైతులు మన్నారుగుడి పారిపోయారు. మిరాశీదార్ల మనుష్యులు అక్కడికికూడా వెంబడించి 22 మందిని అరెస్టు చేయించారు. మిగిలిన వారంతా ముష్టి ఎత్తుకొని బ్రతుకుతున్నారు. రైతులను, కూలీలను మిరాశీదార్లు కొట్టడము చట్టం వచ్చాక విపరీతంగా పెరుగుతూంది. వీటి విషయమై పోలీసులు కేసులు పెట్టారు. ఎంతో సొమ్ము ఖర్చుపెట్టి మాయావరంలో రైతులు మిరాశీదార్లపై తమ్ము కొట్టినందుకు కేసులు నడపవలసివస్తూంది. వల్లక్కోటై (కుంభకోణం తాలూకా) గ్రామంలో పోలీసులతో కుమ్మక్కయి మిరాశీదార్లుచేస్తూన్న దారుణాలకు అంతులేదు.

మిరాశీదార్లను అరెస్టుచేయాలి

"ఇప్పుడు జరుగుతూన్న దారుణాలు [illegible]లంటే ఇల్లాంటి దౌర్జన్యాలు చేసినప్పుడు మిరాశీదార్లనైనా సరే అరెస్టు చేయాలి. పోలీసులే కేసులు నడపాలి. ధనం వసూలుచేసి, [illegible] మందికూలీలను తీసుకురాకుండా అటంకపరచాలి. ఇంతవరకు కొన్ని వందలమంది రైతులు, కూలీలు అరెస్టు అయ్యారు. కాని, ఒక్క మిరాశీదారుమీద కూడా చేయి పడలేదు. రైతులు రాక్షసులూ, మిరాశీదార్లు అహింసావ్రతులూ యని ప్రభుత్వ భావమేమో.

"తేపింగ అనే గ్రామంలో (మాయవరం తాలూకా) మిరాశీదార్లు రైతుల ఇళ్ళకు రాళ్ళు వేయించడం, తలుపులు పగలకొట్టి రైతుల ఇళ్ళు పీకివేయడం ఈ నెల 14 తేదీన నా కళ్ళతో చూశాను. ఒకరిని కత్తులు బల్లెములతో పొడవగా మాయవరం హాస్పిటలులో పడివుండగా చూశాను. ఇటువంటి దౌర్జన్యాలు జరుపడంతో రైతులను అణచివేయడం సాధ్యం కానివని. ప్రజారక్షణ చట్టం తంజావూరు జిల్లాలో పనికిమాలినది.

కూలీలతోటి ఒడంబడిక ఉల్లంఘించారు

"మిరాశీదార్లకు, కూలీలకు కూలి[illegible] యంలో ఏర్పడిన రాజీ అమలుజర[illegible] లేదు. సరియైన కూలీ ఇవ్వరు. పై[illegible] కూలీలను తెచ్చుకొంటున్నారు. కొన్ని[illegible] రైతుకు పెళ్ళవలసిన పంట వాటా కూడా ఇవ్వటంలేదు. ఇదేమంటే సాతబకాయీ అంటున్నారు.

"ఒక్క రైతుసంఘాలు బలంగావున్న చోట మాత్రమే కూలి, పంట పంపకం విషయం షరతుల ప్రకారం అమలుజరుగుతున్నాయి.

"మొత్తంలో చెప్పాలంటే తంజావూరు జిల్లాలో కౌలుదార్ల, కూలీలస్థితి దుర్భరంగా వుంది. పై కూలీలను తేవడంవలన కూలీలు అప్పుటోట్లా మాడిపోతున్నారు. రైతుసంఘాలలో చేరినా, ఎక్కువ కూలి అడిగినా హింసలు పాలవుతున్నారు. ప్రజారక్షణ చట్టం పేరుతో పోలీసులు వారిని మరింత హింసిస్తున్నారు. సరియైన వేతనాలు ఇచ్చేటట్లు చూడడానికై లేబర్ ఆఫీసర్లకు [illegible] చెప్పాలి. ఆ విధంగా ప్రభుత్వం చర్య తీసు[illegible] కొంటేనే రైతులకు, కూలీలకు మిరా[illegible] దార్లకు మధ్య సద్భావం ఏర్పడుతుంది. ముందు ఏదైనా పంట వృద్ధిపొందుతుంది."

హిందువులు - ముస్లింలలో విశ్వాసం నెలకొల్పాలి

గాంధీజీ ఉపన్యాసం

పాట్నా, మార్చి 29

గాంధీజీ ప్రార్థనసమయంలో ఉపన్యసిస్తూ తాను సంచారంచేసిన గ్రామాలను గురించి చెప్పుకూ యిలా అన్నారు.

"హిందువులు తాముచేసిన దురంతాలకు తమ హృదయపూర్వకమైన పరితాపమును బహిరంగంగా తెలియజేయనందుకు చాల చింతిస్తున్నాను. నేను సాయంకాలం ఉపన్యసించిన సభలో తమ సంతాపాన్ని తెలియజేయవలసిందనికోరితే ఒక్క హిందువు కూడా లేచి బహిరంగంగా చెప్పలేదు. ఈవిధంగా పరిస్థితులు కొనసాగితే మనం ముస్లిం సోదరుల భయాల్ని అనుమానాల్ని ఎలా పోగొట్టగలం? ముస్లిములు బాధలకు గురిఅయినవారు వారి హృదయాలలో హిందువులను గురించి నమ్మకంగా భావించడం ఎలా సాధ్యపడుతుంది?

"కొట్లాటలకు ప్రధానులైన ముఖ్యులైనవారు పోలీసులకు ఇంకా పట్టుబడకుండా తిరుగుతున్నారు. అల్లాటప్పుడు మహమ్మదీయులు తమ తమ గ్రామాలకు తిరిగి వెళ్ళడానికి భయపడుతున్నారంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. హిందువులు అతనికి సహాయం చెయ్యకపోతే అతను ఇంతవరకూ అరెస్టు కాబడకుండా తప్పించుకోవడం అసంభవమని నేను తలుస్తున్నాను.

"ఇటువంటి అమానుషకృత్యాలు జరుగుతుంటే కాంగ్రెసువాదులు తమ బాధ్యతలను తప్పించుకోలేరు. నేరస్తులు బహిరంగంగా బయటికివచ్చి తాముచేసిన హింసా పాతకాన్ని కడుక్కొనేటట్లు చేయాలి."

శిక్షలు లేని విలంటి అచ్చట ముస్లింల వ్యవహారములు సక్రమముగా కుదుటబడేవరకు బీహారు విడచి వెళ్ళవద్దని గాంధీజీని ప్రార్థించారు.

ఈరోజున పైసాయిని కలుసుకోవడానికి ఢిల్లీ వెళ్ళుతున్నప్పటికీ వెంటనే తిరిగి వస్తానని, తన కార్యక్రమము పూర్తి అయ్యేవరకు బీహారులో తప్పక ఉంటానని గాంధీజీ హామీ యిచ్చారు.

ప్రస్తుత మంత్రివర్గం మీదకూడా ముస్లిముల విశ్వాసం కోల్పోయినదని చెప్పగా మంత్రివర్గం అత్యధిక ప్రజల ఓట్లతో ఎన్నికోబడినదనియూ, మంత్రివర్గాన్ని మార్చాలంటే అది అత్యధికసంఖ్యాకప్రజలే చేయగలరని గాంధీజీ చెప్పారు, బెంగాలు మంత్రివర్గాన్నిగురించి అచ్చట హిందువులు పై విధంగా ఆరోపించిన అవిశ్వాసానికి తానిదే జవాబు చెప్పానన్ని గాంధీజీ ఉదహరించారు.

తమకున్న కష్టాలను తీర్చమని మంత్రివర్గానికి తెలియజేస్తే, ప్రభుత్వం వాటిమీద తగినంతదృష్టి కేంద్రీకరించేటట్లు తాను చూస్తానని మహాత్మాగాంధీ చెప్పారు.

ప్రస్తుత మంత్రివర్గంపోతే ముళ్ళిపరంకుశ ప్రభుత్వమేగదావచ్చేదని గాంధీజీ తెలియజేప్పారు.

ఇరుగుపొరుగు వాళ్ళతో స్నేహపూర్వకమైన మంచి సంబంధాలతో కలసిమెలసి ఉండమని ముస్లిం కాందిశీకులకు గాంధీజీ హితవొసంగారు.

ప్రత్యేక ప్రాంతాలను ముస్లింలు ఉండటానికి ఏర్పాటు చేయవలసినదని చెప్పిన సూచనకు గాంధీజీ ప్రభుత్వం కొంతమంది పరాన్నాబోటనే ఉండమని నిర్బంధింపజాలదని చెప్పారు.

తన ఉపన్యాసాలలో నౌఖలి దురంతాలను గురించి ఎక్కువసార్లు ఎందుకు ఉదహరిస్తున్నావని అడిగిన ప్రశ్నకు గాంధీజీ జవాబు చెపుతూ యిలా అన్నారు. "బీహారులో ఎంత హత్యాకాండ జరిగినదో నౌఖలిలో కూడా అంత హత్యాకాండ జరిగింది. అవిషయాన్ని చెప్పకపోతే నేను పిరికివాడి నవిపించుకుంటాను. ముస్లింల తప్పులను నేను చెప్పినప్పుడు చాలరగ్గింది, ఉగ్రతగ మాట్లాడాను"

తమ దురాక్రమణ విధానసంతో భద్రతా సంఘం వంతు కలవాలట

అమెరికా ప్రభుత్వ సూచన

న్యూయార్కు, మార్చి 28

గ్రీసు, టర్కీల్లో తాము తలపెట్టిన సామ్రాజ్యవాద దుర్మాక్రమణ విధానానికి భద్రతాసంఘ మద్దతు కూడా సంపాదించాలని అమెరికా ప్రభుత్వం అనుకొంది. ఆ సంఘంలో తాముసంపాదించగల మద్దతు బలంతో అదిసాధ్యమని వారిఅంచనా.

ఈనెల భద్రతాసంఘ సమావేశంలో అమెరికా ప్రతినిధి ఆస్టిన్ గ్రీసువిషయం తెచ్చారు.

సోవియట్ ప్రతినిధి గ్రోమికో, ఈవిషయం భద్రతాసంఘ కార్యక్రమానికి సంబంధించినది కాదని ఆక్షేపించారు. కాని, అమెరికా నిరాకరణకి ఆ సంఘం ఆమోదాన్ని సంపాదించాలనుకున్న వారంతా ఆక్షేపణ బలపరిచారు. దానితో ఆస్టిన్ మాట్లాడానికి అనుమతి ఇవ్వబడింది.

ఆస్టిన్ తన ప్రభుత్వ వైఖరిని సమర్థించడానికి ఇలా అన్నారు:

"ఉత్తర గ్రీసులో సాయుధ ముఠాలు గ్రీకు ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్నాయి. ఆ ప్రభుత్వపు శక్తికి భంగం కలిగిస్తున్నారు. ఈ ముఠాల చర్యల ఫలితంగా ఆర్థిక, రాజకీయ సంక్షోభం తీవ్రమవుతూంది. ఈ పరిస్థితుల నెదుర్కొనేశక్తి లేక ప్రస్తుత గ్రీకు ప్రభుత్వం అమెరికానుండి ఆర్థిక, తదితర సహాయాన్ని కోరవలసి వచ్చింది."

భద్రతాసంఘం కూడా వంతు కలవాలట

"అమెరికా సహాయం మాత్రమే చాలదు. భద్రతా సంఘం కూడా ప్రస్తుత గ్రీకు ప్రభుత్వ రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి. గ్రీసు ఉత్తర సరిహద్దుల నానుకొని ఉన్న దేశాలు గ్రీసులో పోరాటాలకు తోడ్పడుతున్నాయి. అందుచేత అరగబడిన భద్రతాసంఘం ఆ సరిహద్దు ప్రాంతాల్లో కొంతమంది తనిఖీదారులను ఏర్పాటుచేయాలి.

"గ్రీసుకు సహాయం చేయడానికి అమెరికా తీసుకున్న చర్యలూ, ఈ పద్ధతైన సరిహద్దు పరిశీలన కలిసి పరిస్థితులకు దోహదం చేయగలవు అని చెప్పి, తమ సామ్రాజ్యవాద విధానంలో భద్రతాసంఘాన్ని కూడా వంతు కలవమన్నారు.

విదేశాలమీదా పెత్తనంచేయాలన్న ఉద్దేశం లేనేలేదన్నారు. ప్రతి మిత్రరాజ్యమూ తన ఇష్టంవచ్చిన పరిపాలనా విధానాన్ని అనుసరించవచ్చుననే హక్కును అమెరికా గుర్తిస్తున్నదట. కాని, ఆ విధానం ఆదేశ ప్రజలు స్వేచ్ఛగా నిర్ణయించుకున్నదై యుంటేనే అమెరికా ఒప్పుకుంటుందట. దీని అర్థం - అమెరికా పెట్టుబడిదారులకు అనుకూల వర్గాలు నిర్ణయించిన విధానం అన్నమాట. ఒకదేశ వ్యవహారాల్లో మరొకదేశం జోక్యం కలిగించుకోకూడదంటూ ఆస్టిన్ సిగ్గువిడిచి మాట్లాడారు.

ఈ ఉపన్యాసంపై తన అభిప్రాయాన్ని తరువాత చెబుతానని సోవియట్ ప్రతినిధి గ్రోమికో అన్నాడు. డిప్యూటీ చైర్మన్ ఏప్రిల్ మొదటివారానికి వాయిదా వేయబడింది.

తమ దురాక్రమణ విధానానికి బాధ్యతను సోవియటుపై తోస్తున్నారు

వాషింగ్టన్, మార్చి 28

కొరియా మొదలైన అమెరికా ఆక్రమిత ప్రదేశాల్లో అమెరికా ప్రభుత్వ పెత్తనాన్ని నిలబెట్టడానికి అదనంగా 80 కోట్ల డాలర్లు కావాలంటూ అమెరికా యుద్ధశాఖ శాసనసభను కోరుతూంది. తమ సామ్రాజ్యవాద దురాక్రమణ విధానానికనుసరించి కోరుతూన్న ఈ కోరికను బలపరచుకోవడానికి ఈ శాఖవారు కొన్ని వ్యాఖ్యలను సృష్టించారు. తన ఆధీనంలోవున్న ఉత్తర కొరియాలో సోవియటు 5 లక్షల సైన్యాన్ని సిద్ధంగా వుంచిందనీ, యూరప్ లో సోవియటు అక్రమిత మండలాల్లో పోలిసు ప్రభుత్వాలను నెలకొల్పుతూందనీ యీ పత్రాలు నిరాధారోపణలు చేస్తున్నాయి.

ముస్లింకాందిశీకులకు గాంధీజీ హామీ

జహనాబాద్, మార్చి 28

ముస్లింలీగు రిలీఫ్ కమిటీవారు జహనాబాద్ సబ్‌డివిజన్‌లో ఉన్న ముస్లిం కాందిశీకుల బాధలను తెలియజేసే హృదయగర ఒక విజ్ఞాపనను మహాత్మా గాంధీకి సమర్పించారు.

వారు మెమొరాండంలో తెలియజేసిన ప్రతి అంశానికి తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ గాంధీజీ తనకు సాధ్యమైనంతవరకు కాందిశీకుల కోర్కెలు నెరవేర్చడానికి కృషిచేస్తాననియూ, అవసరమయినవి ప్రభుత్వంతో చెప్పి చేయిస్తాననీ హామీ యిచ్చారు.

గాంధీజీ అబ్దుల్ గఫూర్‌ఖాన్‌తో కలసి నగరానుండి రెండుమైళ్ళ నడచి వెళ్ళి ముస్లిం కాందిశీకులున్న ముస్లింలీగు క్యాంపును చూశారు. గాంధీజీని చూడగానే కాంది

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు. 24-0-0
విడిపత్రిక	0-1-0
వారపత్రిక సం॥ చందా	8-0-0
వారపత్రిక	0-3-0

Edited, Printed & P[illegible] by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mochairajapuram, Bezwada.

END OF ISSUE